# ప్రజాసేవ

## ప్రఫుల్లచంద్ర




దేశంలో ఎన్నికలు ప్రకటించారు.

ప్రచారం ప్రారంభం అయింది.

పెద్దిరెడ్డిగారి పాలేరు పుల్లయ్య కొలువుకు వెళుతూ దేవాలయం గోడమీద గీచిన గబ్బిలం బొమ్మ, దానికింద ఈ గుర్తుకే మీఓటు అన్న అక్షరాలూచూసి అలాగే కొయ్యబారిపోయాడు.

అతని గుండె ఝల్లుమంది ఒళ్ళు జలదరించింది చలి జ్వరం వచ్చినట్లు ఒణుకు ప్రారంభం అయ్యింది.

అలాంటి స్థితిలోనే పెద్దిరెడ్డి యింటికి వెళ్ళాడు పుల్లయ్య ఆలస్యానికి కారణం చెప్పి ఇది చలి జ్వరమా దొరా! డాకటారు కాడికి పోనా? అని అడిగాడు భయం భయంగా.

పాతకాలం నాటి చెక్క కుర్చిలో కాళ్ళుబార చాపుకుని చుట్ట కాల్చుకుంటూ కూర్చున్న పెద్దిరెడ్డి కాళ్ళు కిందకు దింపి నిటారుగా కూచుంటూ కాసేపు ఆలోచించి ఘొల్లున్న నవ్వేశాడు.

ఎలక్షన్ ప్రకటన చూడగానే నీ గుండె ఝల్లుమంది! ఒణుకు ప్రారంభం అయింది కదూ? అది చలిజొరం కాదురా ఎదవా ప్రజాసేవ ప్రజాసేవ చియాలని నీ రక్తం తహ తహ లాడిపోతోందన్నమాట ప్రజాసేవకులందరికీ అలాగే అవుద్దిలే అంటూనే నవ్వు ఆపి

గంభీరంగా కాసేపు ఉండిపోయాడు పెద్దిరెడ్డి దీర్ఘంగా ఆలోచించాడు. తల పంకించాడు.

పెద్దిరెడ్డి పదేళ్ళుగా ప్రజా సేవ చేసిన వాడే కాని ఎందుకనో గబ్బిలం పార్టీ వాళ్ళు అతనికీసారి టికట్ యివ్వ లేదు. ఒక బచ్చాగాడి కిచ్చారు. తానే మిటో తన సత్త ఎమిటో పార్టీ పెద్ద లకు నిరూపించాలన్న కసి అతని గుండెల్లో బుస కొడుతూనే వుంది.

పదరా పుల్లిగా మనం టౌన్ ఎల్లాలి అన్నాడు పెద్దిరెడ్డి అధాట్టుగా కుర్చిలోంచి లేస్తూ.

టౌన్‌లో అరడజను పెద్ద మనుషుల్ని కలుసుకున్నారు ఏవేవో కాగితాలు రాసారు. వాళ్ళు పెట్టమన్న చోట పుల్లయ్య సంతకాలు పెడుతూనే వున్నాడు? ఈ హడావుడి దేనికో అతడికి మాత్రం అర్థం కాలేదు.

టౌన్ నుండి తిరిగి వస్తున్నప్పుడు ఏటి బాబూ యిదంతా? అని అడిగాడు


నీకు ప్రెజాసేవ రోగం తగులుకుందిగా దానికి మందు అని ఫెల్లున నవ్వేశాడు పెద్దిరెడ్డి.

అ సాయంకాలం- ఆ గుడి గోడ మీద గబ్బిలం గుర్తు ప్రక్కనే పావురం గుర్తూ దానికింద మన పుల్లయ్యకే మన ఓటు అన్న అక్షరాలూ ప్రత్యక్షం అయ్యాయి.

ప్రజాసేవ అంటే రోడ్లు వేయడం యింటింటికీ తిరిగి యోగక్షేమాలు విచారించి కష్టాల్లో ఆదుకుని సాయం చేయడం యిలాంటి పనులు చేయాలి కాబోలు అందుకు నా శక్తి సరిపోతాదా అని భయపడ్డాడు పుల్లయ్య.

పెద్దిరెడ్డి గుబురు మీసాల్లోంచి గంభీరంగా నవ్వాడు. అలాంటి పనుల్ని ప్రెజాసేవ అనరురా ఎదవా! ఎట్టి చాకిరీ అంటారు నీవు ఎట్టి చాకిరీ చేయనక్కరలేదు ప్రెజాసేవ అంటే అసెంబ్లీలో ఎత్త మన్నపుడల్లా కిక్కురు మనకుండా చేయి ఎత్తడం కారుల్లో తిరగడం ఇమానం ఎక్కి యిదేశాలకు ఎల్లడం.... అన్నాడు.

ఇమానం అనగానే అయ్యబాబోయ్ నేను ఇమానం ఎక్కడమే అని ఎగిరి గంతేశాడు పుల్లయ్య అయితే నేను




ఈ మౌనం
పిరికి తనం కాదు!
నిశ్శబ్ద సాగర నిగూఢ ఘోష!
ఈ నిరీక్షణ
అసమర్థత కాదు
భావి కాలపు సంచలన వ్యూహం!
ఈ అజ్ఞాతం
అవివేకం కాదు
రేపటి సూర్యోదయానికి
సుప్రభాతం!

కొమిశెట్టి భుజంగరావు

ప్రెజాసేవ చేసేస్తాను దొరా అన్నాడు ఉబ్బిపోతూ.

ఆ రోజు నుండి పెద్దిరెడ్డి వెనకనే తిరుగుతూ రెండు రోజుల్లోనే అనేక విషయాలు తెలుసుకున్నాడు పుల్లయ్య కాని పెద్దిరెడ్డి తనకోసం ప్రచారం కోసం అంత డబ్బు ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం కాలేదతనికి.

ఎవరు పడితే వాళ్లు ప్రజాసేవ చేసేయడానికి వీల్లేదట ఢిల్లీలోనో హైద్రాబాద్‌లోనో బెజవాడలోనో నలుగురు పెద్దలూ కూచుని ఒరేయ్ సొంతపేటసీ సొంత బొంకుల దిబ్బ నీది. అని ఊళ్ళు పంచుకుంటారట దాన్ని టిక్కెట్ యివ్వటం అంటారు టిక్కెట్ లేకపోయినా సినిమా చూడొచ్చు రైలెక్క వచ్చు కాని ప్రజాసేవ మాత్రం చేయడానికి వీల్లేదంటే వీల్లేదు ఎవరూ టిక్కెట్ యివ్వకపోతే స్వంతంగా తనకు తానే టిక్కెట్ యిచ్చుకొని యింక ఊరు మీద పడడమే నేను

ప్రజాసేవ చేస్తానహో అని ఎవరు ఎంత గట్టిగా అరిస్తే వాళ్ళని విజయలక్ష్మి వరిస్తుంది (ట!)

గత పదేళ్లుగా కారుల్లో విమానాలలో జోరుగా ప్రజాసేవ చేసిన పెద్దిరెడ్డికి గబ్బిలం పార్టీ వాళ్ళు మొండిచేయి చూపిస్తే గత రెండు ఎలక్షన్‌లలోనూ పెద్దిరెడ్డితో పోటీ చేసి ఓడిపోయిన చిన్నిరెడ్డి కూడా గుంటనక్క పార్టీ టికట్ యివ్వలేదు.

ఇప్పుడిది యువకల రాజ్యం అంటూ రెండు పార్టీలు యువకులకే టిక్కెట్ యిచ్చారు ఈ బచ్చాగాళ్ళు బకెట్లు కూడా కడగలేరు ప్రజాసేవ ఏం చేస్తారు అని హేళన చేశాడు చిన్నిరెడ్డి.

వీళ్ళెవరికీ లేని అర్హత నాకు ఉందంటే నాకుందని పందికొక్కు పాము ఏనుగు పులి కూడా నామినేషన్లు వేసాయి.

గుంటనక్క కోసం పార్టీకే ళ్ళు అహోరాత్రాలూ పని చేసి (ఈలోగా అరడజను పార్టీలు మారి) ఎవ్వరూ టిక్కెట్ యివ్వకపోవడంతో సోమాలయ్యకి బెంగగా వుంది. ఉక్రోషంగా ఉంది కసి కసిగా వుంది.

ప్రజాసేవ చేయాలన్న తన ఆత్మ తని ఆంధ్రులెవరూ గుర్తించడం లేదు గొప్పవాళ్ళని ఎవరిని గుర్తించారు ఈ గుడ్డి ప్రజలు?! విదేశీయులు గుర్తించిన తరువాత వాడు మా వాడేనండీ అనడం తప్ప వీళ్ళకేం తెలుసు!

వద్దు మొర్రో అని మొత్తుకున్నా ఈ ప్రజలకు తను సేవ చేయాలి తన అకాంక్షను ఈ నాయకులెవరూ గుర్తించి చావరేం? తనకు టిక్కెట్ యివ్వరేం? ఇదేదో విదేశీ కుట్రలా వుంది తాను మరో రెండు మూడేళ్ళకంటే ఎక్కువ కాలం బ్రతకడు ఈలోగా ప్రజాసేవ చేసుకోలేకపోతే పుట్టగతులుండవు

అందుకే తనకు తానే టిక్కెట్ యిచ్చుకుని నామినేషన్ వేస్తే ఎన్నికల కమిషన్ అతనికి తేలు గుర్తు కేటాయించింది ఆ ఆనందం భరించలేక గుండె గొడవ చేయగా నామినేషన్ వేసిన రోజునే సోమాలయ్య ఆసుపత్రిలో చేరాడు.

రోజులు గడుస్తున్న కొద్దీ ప్రచారం జోరూ, హోరూ పెరిగింది. గుడి గోడలు పందికొక్కు, గబ్బిలం, గుంటనక్కలు, తేలు, పావురం, గుర్తులతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా వాల్ పోస్టర్లు బ్యానర్లు, కట్ అవుట్లూ, ఎక్కడ విన్నా కూతలూ కారు కూతలూ ప్రజల తలకాయలు వాచిపోతున్నాయి.

ప్రచారం అలా రాజుకుంటున్న తరుణంలో—

టౌన్ ఆసుపత్రిలో- స్పెషల్ వార్డులో—

కిటికీలోంచి బయటకు చూస్తూ నిలుచున్నాడు పుల్లయ్య. అతని ముఖం గంభీరంగా వుంది. చేతికి సిమెంట్ కట్టు వుంది. ఆలోచిస్తున్నాడు.

మంచం మీదున్న దిన పత్రిక మొదటి పేజీలోనే పెద్ద అక్షరాలతో "గబ్బిలం గూండాల ఘాతుకం అన్న శీర్షిక కింద పుల్లయ్యని గూండాలుకొట్టి చెయ్యి విరిచిన సంఘటన గురించి వివరించ బడింది. ఆ రోజు ప్రాంతీయ వార్తల్లో కూడా ఆ విషయం చెప్పారు.

పేపరు వార్త చదువుతూ ట్రాన్సిస్టర్ వింటూ వుంటే ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది పుల్లయ్యకి. పెద్ద హీరో అయిపోయినట్టు.

పేపర్లో వచ్చే వార్తలన్నీ పచ్చి నిజాలని రేడియోలో వార్తలు సాక్షాత్తూ ఆ సత్య హరిశ్చంద్రుడే చదువుతాడని నమ్మిన పుల్లయ్య యిప్పుడు నవ్వుకున్నాడు- అతనికి ప్రపంచం అర్థం అవుతుంది

అక్కడ సొంత పేటలో పెద్దిరెడ్డి నవ్వుకున్నాడు. ఇక్కడ టౌన్‌లోని పత్రికా విలేఖరి పుల్లయ్యకి కట్టు కట్టిన డాక్టరూ నవ్వుకున్నారు.

ప్రజాసేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో ప్రాణాలకు తెగించి విరిగిన చేతితో సరాసరి ఆసుపత్రి బెడ్ నుండి వచ్చి ప్రచారం ప్రారంభించాడు పుల్లయ్య.

పుల్లయ్య మీటింగ్‌లు పెట్టలేదు. మైక్‌లు పట్టలేదు. క్యాసెట్‌లు లేవు బ్యానర్లూ, కట్ అవుట్‌లూ లేనేలేవు. కాని ఆ ఊళ్ళో అందరూ అతనికి తెలుసు.

ఇంటింటికీ వెళ్ళి యోగక్షేమాలు విచారిస్తూ అప్పుడప్పుడు విరిగిన చెయ్యి బాధ పెడుతున్నట్టు అబ్బా అమ్మా అని మూల్గితే ప్రజలు ఒహో అహా అనుకున్నారు!


మొదట్లో

పుల్లయ్య తనకు సరియైన ఉజ్జీకాదని తన గెలుపు ఖాయం అని విర్రవీగిన గబ్బిలం గారి గుండెలు యిప్పుడు జారెత్తిపోయాయి. గుంటనక్క గారి తోక వాలిపోయింది.

గబ్బిలం గారు పుల్లయ్య యింటికి వచ్చి "మనం మనం ఒకే కులం. మన కులం వాళ్ళంతా ఎవరికీ ఓటేస్తే వాళ్ళే గెలుస్తారు. నీ వల్ల మనకులం ఓట్లు చీలిపోయి యిద్దరమూ ఓడిపోతాం. కనుక నీవు పోటీ నుండి విరమించు" అన్నారు

మీరే విరమించి నన్ను గెలిపించవచ్చుగా అందామనుకొని మౌనం వహించాడు పుల్లయ్య.

## ఇద్దరు తండ్రులు



"నీ పేరు?" అడిగాడు పోలింగ్ ఆఫీసరు.

"రాములు"

"తండ్రి పేరు?"

"నరసింహం"

"ఈ ఎలక్టోరల్ రోల్‌లో కిష్టయ్య అని ఉందే?"

"నాకు ఇద్దరు తండ్రులు సార్" అన్నాడు రాములు.


-బి.కె. ప్రసాద్ (హైదరాబాదు)

అతనిది చాలా చిన్న ప్రపంచం పెద్దిరెడ్డిగారి దివాణం తప్ప ఏమీ తెలియదు. ఐదో క్లాసు పాఠంలోని నీతులన్నీ అతనికింకా జ్ఞాపకం వున్నాయి చాలా మంచి బాలుడు. రాముడులాగ జీవించాలని అతని కోరిక. అందరికీ అలాంటి కోరికే ఉంటుందనీ అందరూ బుద్ధిమంతులే అని అతని నమ్మిక.

అయితే ఎన్నికల ధర్మమా అని అతని పరిధి విస్తృతం అయింది? లోకంలో ఎంత మోసం ఉందో తెలిసింది పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న పెద్దల్లో పెద్దిరెడ్డితో సహా ఎంత స్వార్థం మోసం ఉన్నాయో అర్థం అయింది, పెద్దిరెడ్డి తనను రాజకీయాల్లోకి దింపాడు గాని, ఈ స్వార్థం మోసం చూశాక తనకు రాజకీయాలు సరిపడవేమో అన్న అనుమానం అతనిని పీకుతుంది.

పావుగంట సేపు నిందించి బెదిరించి చివరకు బతిమాలి బామాలి అప్పుడు బ్రీఫ్‌కేస్ తెరిచి కొన్ని నోట్ల కట్టలు పుల్లయ్యకి అందించాడు గబ్బిలం గారు.

మరో అరగంటకి గుంటనక్కగారు వచ్చారు తనూ కొన్ని కట్టలు అందించాడు.



# మినీకథ

# సన్మానోత్సవం

తాతపూడి బ్రహ్మానంద శాస్త్రి




స్థానిక సుబ్బారావు ఆడిటోరి యంలో ప్రపంచ అవార్డు వచ్చిన 'నాచుమొక్కలు' నవలా రచయిత కళాసంపూర్ణ కల్యాణ రావుగార్కి ఘన సన్మానం అన్న ప్రకటన చూసిన మిత్రులు శ్రేయోభిలాషులు ముఖ్యలు అతి ముఖ్యలు ఆనందించారు.

అంతా హుటాహుటిన సన్మా నోత్సవం చూడ్డానికి హాలంతా నిండారు.

వేదికమీద అతిరథ మహా రథులున్నారు.

మా తెలుగుతల్లికి మల్లెపూ దండ ఓ పసిపాప గళంవిప్పింది

అధ్యక్షులవారు లేచారు.

నాచు మొక్కలు నవలా రచ యిత కేవలం నాచుమొక్క. అయన నాచుళ్లోంచే పుట్టి నాచునే ఆశ్రయించి పెరిగి పెద్దయి అ నాచు లాంటి సమాజంలోని దుర్గుణాల్ని వెలికితీయడంలో ప్రపంచ రికార్డు సాధించారు. అవార్డు పొందారు. గిన్నీస్ బుక్కులో ఎక్కారు. ఆయన ఒకప్పుడు అట్టడుగున పడివున్న మనిషి. తినడానికి తిండిలేక సంపునీళ్ళు పరమాన్నంగా తాగారు. ఉండటానికి ఇల్లులేక రైల్వే ప్లాట్‌ఫాంమీద పడుకు న్నారు. చదివింది హయ్యరు సెకండరీ చదువయినా వీధిలైట్ల కింద ఎంతో చదువుకున్నారు. ఆయనకు పేదతనంలోని కష్టాలు తెలుసు. ఉన్నవాడు తినలేక ఏడుస్తుంటే లేనివాడు తిండిలేక వేదన పడుతున్నాడు. ఆ వేదన లోని నిర్వేదన మీకు తెలియదు. ఆయనకు తెలుసు. ఆయన పేదల రచయిత. అభ్యుదయ కవి. అని గడియారం ఓ సారి చూసుకుని కూచున్నాడు.

ఇప్పుడు కవిగారికి శాలువా కప్పి పర్సు బహూకరిస్తారు. అన్నాడు ఓ గ్లాసులోని నీళ్ళు కాసిని చప్పరించి ముఖ్య అతిథి

శతమానం భవతి .... వేద మంత్రాలు పూలాభిషేకం జరి గాయి.

కవి ఒంటి మీద ఓ పల్చటి పట్టు కండువా కప్పారు.

దండలు మెడలు నిండాయి. పర్సు చేతిలో నిండుగావుంది ఫోటోలు క్లిక్ మన్నాయి.

❊ ❊ ❊

మన గొప్పతనం నేటికి గుర్తించారే ఈ సమాజంలోని మనుషులు. మెడలో దండలతో గొప్పగా ఇంటికి చేరిన కల్యాణ రావు అన్నాడు శ్రీమతితో.

నాకు తెలియదుటండీ మీరు సామాజికస్పృహవున్న రచయిత. సమాజం బాగు చెయ్యడానికి అందులోని కుళ్ళు. కుసుద్ధం. స్వార్థం సంకుచితత్వం శోధనం చెయడానికి నడుంకట్టారు అంది గొప్పగా భార్యామణి.

ఎంతడబ్బిచ్చారేమిటి?

—వెయ్యినూట పదహార్లని చెప్పారు.

అమ్మో. అంత డబ్బే మన అదృష్టం పండిందండి. మన నాచు మొక్కలు నిజంగా తరిం చాయి అంది ఆనందంగా భార్యా మణి.

మన రచనఅంటే అంతే. అని పర్సుతీసాడు జేబులోంచి. తనకు లభించిన ధనాన్ని చూసు కుని ఓ సారి మురిసిపోదామని.

పర్సుని దులిపాడు.

ఆశ్చర్యం.

పైసాపడలేదు.

మరోసారి వెతికాడు ఒంద నోట్లు లోపల ఇరుక్కున్నాయే మోని.

ఏం దొరకలేదు కాని. ఓచీటి బొఱుక్కున నక్కినట్లు కింద పడింది.

కవిగార్కి.

మాది కొత్తగా ఐక్క సంస్థ. మీ లాంటి పేరున్న రచయితను సన్మానిస్తే మా సంస్థకు పేరు వస్తుందనే స్వార్థంతో ఇలా చేసి నందుకు క్షమించాలి అని రాసి ఉంది.

కల్యాణరావు కంగుతిని నిరు త్తరు డయ్యాడు. ఇది సన్మా నమో అవమానమో అర్థంకాక!

---

పుల్లయ్య పోటీనుండి విరమించా డన్న వార్త సొంతపేటలో దావానలంలా వ్యాపించింది.

చెయ్యి విరిచిన గూండాలు ఈసారి ప్రాణం తీస్తారేమో నన్న భయంతో పుల్లయ్య పోటీ నుండి విరమించివట్లు జనం చెప్పుకున్నారు. అతని సట్ల సాను భూతి చూపారు.

తను నిలబెట్టిన బొమ్మ తనకే ఎదురు తిరిగి నందుకు పెద్దిరెడ్డికి కోపం రాలేదు. గబ్బిలం గారు ఆయన్నీ కలుసు కున్నారు మరి.

ప్రచార ఘట్టం ముగిసింది గబ్బిలం గారు తన విజయం తథ్యం అని మురి సిపోతున్న తరుణంలో మరో వార్త సుడిగాలిలా వ్యాపించింది.... పోటి దారు లందరూ దిగ్భ్రాంతి తీరాక చది కిల బడ్డారు.

నామినేషన్ వేసిన రోజునే ఆసు పత్రిలో చేరిన తేలుగారు- ప్రజసేవ చేయాలన్న తన తపన తీరకుండానే ఎవరితోనూ చెప్పకుండానే కన్ను మూసారు.

అందువల్ల ఎన్నికలు వాయిదా!

మరోవారం రోజులకు టౌన్‌లో ప్రజాసేవ పాన్‌షాప్ ప్రారంభోత్సవం జరిగింది.దాని ప్రొప్రయిటర్ పుల్లారావు గారు!- ఒకనాటి పాలేరు పుల్లయ్య.

పోటీనుండి ఎందుకు విరమించావని యిప్పుడెవరైనా ఆతనిని అడిగితే అదే నేను చేసిన గొప్ప ప్రజాసేవ! అంటా డతడు! ❊